కూకట్‌పల్లిలో ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షలకు కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 5న ఇంటర్ ప్రథమ ఏడాది విద్యార్థులు 599 మంది, ద్వితీయ 594 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరికోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ రమణారెడ్డి తెలిపారు. అలాగే ఇక్కడ చదువుతున్న విద్యార్థులు నిజాంపేట, బాచుపల్లి ప్రాంతాల్లో పరీక్షలు రాయనున్నారు. మొదటి ఏడాది రెగ్యులర్ 459, ఒకేషనల్ 139, రెండో ఏడాది రెగ్యులర్ 373, ఒకేషనల్ 130 మంది పరీక్షలు రాస్తున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటయ్య తెలిపారు.

బాలానగర్‌లో 15 సెంటర్లు..

బాలానగర్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ నెల 5వ తేదీనుంచి ఇంటర్ మొదటి సంవత్సరం, 6వ తేదీ నుంచి ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం 9 నుంచి 12గంటల వరకు పరీక్ష ఉంటుందని అధికారులు తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షలు ఈనెల 24, సెకండ్‌ఇయర్ పరీక్షలుఈనె 25వ తేదీతో ముగియనున్నాయి. అయితే బాలానగర్ డీసీపీ జోన్ పరిధిలో మొత్తం 72 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండల వారీగా బాలానగర్ -1, బాచుపల్లి -21, దుండిగల్ -6, కూకట్‌పల్లి 37, కుత్బుల్లాపూర్‌లో 15 సెంటర్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

కూకట్‌పల్లి జోన్‌కు ఇద్దరే కొత్త జవాన్లు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోన్‌కు బదిలీపై ఇద్దరు జవాన్లు కొత్తగా వచ్చారు. రెండు రోజుల క్రితం జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి 139 మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కూకట్‌పల్లి జోన్‌లో ఒక్కో సర్కిల్ నుంచి ఒక్కొక్కరు వెళ్లగా.. ఆ ఐదుగురితో పాటు అదనంగా కూకట్‌పల్లి, గాజులరామారం సర్కిల్‌కు ఒక్కొక్కరు వచ్చారు. తాజాగా జరిగిన బదిలీలు అన్నీ కూడా జవాన్ల విజ్ఞప్తుల మేరకు పక్కపక్క సర్కిళ్లకే బదిలీలు చేస్తూ అధికారులు తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. అధికారుల ఇష్ట ప్రకారం కాకుండా జవాన్ల సూచనల మేరకు ఇవ్వడంపై పారిశుధ్య నిర్వహణలో పెద్దగా మార్పులేమీ కనిపించవని అధికార వర్గాలే చర్చించుకుంటుండటం గమనార్హం.

ప్రజావాణికి 14 ఫిర్యాదులు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 14 ఫిర్యాదులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్ ఏడు, ఇంజనీరింగ్ ఐదు, ఎలక్ట్రికల్ రెండు చొప్పున రాగా సంబంధిత విభాగాల అధికారులకు పంపించినట్లు జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

శ్రీసాయినగర్‌లో చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం అందరిపై ఉందని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఇగ్నైట్ విద్యాసంస్థల తరఫున శ్రీసాయినగర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులతో పాటు పాదాచారులు, వాహన దారులకు ఇది ఎంతగానో ఉపయోగపడనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా వేసవి ప్రారంభం నుంచే చలివేంద్రాన్ని అందుబాటులోకి తెస్తున్న ఇగ్నైట్ చైర్మన్ కొర్లకుంట రమేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో వైఎస్ ప్రసాద్, అచ్యుతరామయ్య, దుర్గాప్రసాద్ రెడ్డి, ఉమామహేశ్వరావు, తులసి, విష్ణు, ప్రసాద్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



● ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

కేపీహెచ్‌బీ ధనలక్ష్మీ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. సోలార్ సిస్టం, వాటర్ ప్యూరిఫికేషన్, హ్యూమన్ బాడీ, కిడ్నీ తదితర ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. 35 మంది విద్యార్థులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజకుమారి తెలిపారు.

- కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.18, బెండకాయ రూ.45, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.23, కాకరకాయ రూ.32, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.10, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.19, గోబీ పువ్వు రూ.18, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.45, గోరు చిక్కుడు రూ.40, బీట్‌రూట్ రూ.15, క్యాప్సికం రూ.32, ఆలుగడ్డ రూ.20, కీర రూ.18, దోసకాయ రూ.26, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.18, కంద రూ.65, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.34, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.45, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.40, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.40-50, మునగ కాయలు రూ.8-10, పచ్చిబఠాణి రూ.40, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.180, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.120, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.75, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.60, పల్లికాయ రూ.60, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ కోత ఉండనుందని ఆ శాఖ ఏ.ఈ.రాకేష్ గౌడ్ తెలిపారు. వచ్చే వేసవి కాలం దృష్ట్యా లైన్ క్లియర్.. ఏ.బీ.స్విచ్ ఎరక్షన్ పనుల కారణంగా విద్యుత్ కోత ఉండనుందని ఆయన పేర్కొన్నారు. 11 కేవీ ఎస్‌బీఐ కాలనీ ఫీడర్ పరిధిలోని ఆర్.ఆర్.ఆర్. వైన్స్ రోడ్, ఎస్.బి.ఐ. కాలనీ, కైతలాపూర్ ఫ్లై-ఓవర్ ప్రాంతం, చందానాయక్ తండాలోని ఓ భాగం ఏరియా పరిసరాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, అదే విధంగా, 11 కేవీ వివేకానంద నగర్ ఫీడర్ పరిధిలోని గాయత్రీ నగర్, జ్యోతినగర్, చంద్ర గార్డెన్ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా ఉండదు.

పర్వత్ నగర్ ఫీడర్ పరిధిలోని పర్వత్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంతం, గవర్నమెంట్ స్కూల్ ఏరియా, జనప్రియనగర్‌లలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు.

కేపీహెచ్‌బీకాలనీలో..

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో సమ్మర్ యాక్షన్ పనుల్లో భాగంగా మంగళవారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వాణి ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 నుంచి 3 వరకు గోకుల్ ప్లాట్స్ ప్రాంతంలో విద్యుత్తు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

లౌడ్ స్పీకర్ల వినియోగానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

హైదరాబాద్ సిటీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో పరిధిలో లౌడ్ స్పీకర్ల వినియోగానికి సంబంధించి లైసెన్సులు కావాల్సిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సైబరాబాద్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. లౌడ్ స్పీకర్లు వినియోగించేవారు, విక్రయించే వారు హైదరాబాద్ సిటీ లౌడ్‌స్పీకర్ రూల్ 1963 ప్రకారం కచ్చితంగా నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. లైసెన్సులు కావాల్సిన వారు (www.cyberabadpolice.gov.in) వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లైసెన్సులు పొందిన తర్వాతే వాటి వినియోగం లేదా విక్రయాలు చేపట్టాల్సి ఉంటుందని, మరిన్ని వివరాలకు సైబరాబాద్ పోలీసులను సంప్రదించాలని తెలిపారు.



కేపీహెచ్‌బీ ఫంక్షన్ హాల్ సమీపంలో తాజాగా బోర్ వెల్ వేస్తున్న పాత అపార్ట్‌మెంట్ వాసులు

ఇష్టారాజ్యంగా
బోర్‌వెల్ తవ్వకాలు..!

అడుగంటిపోతున్న భూగర్భ జలాలు ● కేపీహెచ్‌బీలో బోర్లలో నీరు రాక ప్రజల అవస్థలు

కేపీ హెచ్‌బీకాలనీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : ఇంటింటా బోర్‌వెల్ వేస్తుండడంతో కేపీహెచ్‌బీకాలనీలో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా పేరుగాంచిన కేపీహెచ్‌బీలో తాగునీటికి కటకట నెలకొంది. దీంతో జనాభాకు అనుగుణంగా తాగునీటిని సరఫరా చేయడంలో హైదరాబాద్ మెట్రో పాలిటన్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డు చేతులు ఎత్తేసిందనే చెప్పవచ్చు. ఒకప్పుడు వేలల్లో ఉండే జనాభా ప్రస్తుతం లక్షకు పైగా పెరగడంతో అందుకు తగినట్లుగా సురక్షితమైన నీరు అందించలేకపోతున్నారన్న విమర్శలు సర్వత్రా విన్పిస్తున్నాయి. 2014 వరకు ఒక్కో ఇంటిలో రెండు లేదా మూడు కుటుంబాలు మాత్రమే ఉండేవి. తాజాగా అపార్ట్‌మెంట్ కల్చర్‌తో అదే 66,111, 311 గజాల్లో 7-12 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వేసవి కావడంతో బోర్లు ఎండిపోవడంతో జలమండలి సరఫరా చేసే నీరు ఏ మాత్రం సరిపోవడం లేదు.

బోర్ లేని ఇల్లే ఉండదు

కేపీహెచ్‌బీలో బోర్‌వెల్ లేకుండా ఇల్లు కట్టే పరిస్థితి లేదనే చెప్పవచ్చు. ఈడబ్ల్యూఎస్ 66 గజాలయినా, ఎంఐజీ 111 గజాలు అయినా బోర్ వేయడం కామన్ అయిపోయింది. కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1 నుంచి కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ వరకు ఎక్కడ చూసినా కొత్తగా బోర్‌వెల్ వేయడం లేదా పాత బోర్‌ను రిపేర్ చేయడం కన్పిస్తుంది. రెవెన్యూ అనుమతుల మేర బోర్‌వెల్ వేయాల్సి ఉన్నా.. ఆమ్యామ్యాలకు అలవాటుపడిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో ఇష్టారాజ్యంగా బోర్‌వెల్ తవ్వకాలు జరుగుతున్నాయి. కొత్తగా ఎవరైనా బోర్ వేస్తే ఆ సమీప బోర్లు పనిచేయడం లేదు.



భువన విజయం గ్రౌండ్ ఎదురుగా ఓ వీధిలో బోర్‌వెల్‌కు మరమ్మతులు

ఒక్కో కుటుంబంపై రూ.2వేలు భారం

ఎప్పుడు ఏప్రిల్, మే నెలలో నీటికోసం జనం అవస్థలు పడేవారు. కానీ తాజాగా ఫిబ్రవరిలోనే ట్యాంకర్లపై ఆధారపడాల్సి వచ్చిందని కేపీహెచ్‌బీ ఒకటో రోడ్డులోని ఓ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధి తెలిపారు. అద్దెలు ఏడాది లేదా రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచడం సర్వసాధారణం. కాకపోతే అపార్ట్‌మెంట్స్, వ్యక్తిగత గృహాల్లో నీటి ట్యాంకర్‌లు ఎన్ని తెప్పించుకుంటే అదంతా అక్కడ నివాసం ఉండే వారికి అదనపు భారం అవుతుంది. ఈసారి ఫిబ్రవరిలో ఒక్క కుటుంబంపై రూ.500 భారం పడగా.. మార్చి, ఏప్రిల్, మే పరిస్థితి ఈసారి రూ.2వేలకు పైనే ఉంటుందని కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లో నివాసం ఉండే శ్రీనివాస్ తెలిపారు. ట్యాంకర్ బుక్‌చేద్దామంటే 48 గంటలకు ఒకటే బుక్ అవుతుందని, ప్రైవేటు ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తుండటంతో రూ.1000 చెల్లించాల్సి వస్తుందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

గత ఏడాది కంటే 30శాతం డిమాండ్

నీటి సప్లై నిత్యం 60 ట్యాంకర్ల ద్వారా జరుగుతూనే ఉంది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే రోజుకు 120 ట్యాంకర్లు బుకింగ్ జరిగాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి 30శాతం డిమాండ్ ఉంది. నీరు ఎంతో అమూల్యమైనది. నీటిని పొదుపుగా వాడుకోవాలి. తాగునీటిని వృథా చేస్తున్నట్లు మా దృష్టికి వస్తే వెంటనే పరిశీలించి జరిమానాలు విధిస్తాం.

- వైష్ణవి, బాలాజీనగర్ సెక్షన్ మేనేజర్

మూసాపేట సమస్యలు పరిష్కరించాలి

- ● లేకుంటే జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- ● ప్రజావాణిలో గళమెత్తిన కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్‌పల్లి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మూసాపేటలో నెలకొన్న సమస్యలను మున్సిపల్ అధికారులు పరిష్కరించకుంటే కాలనీవాసులతో కలిసి జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కాలనీసమస్యలను అధికారులకు వివరించారు. డివిజన్ పరిధిలోని స్నేహపురికాలనీ, మోతీనగర్, బీఎస్‌పీ కాలనీ, అవంతనగర్‌తోట, పాండురంగానగర్, జనతానగర్, మూసాపేట యాదవబస్తీ, అంబేద్కర్‌నగర్, భరత్‌నగర్‌తో పాటు పలుకాలనీలలో సరిపడా వీధిదీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మూసాపేట డివిజన్‌కు ఆనుకుని ఉన్న మైసమ్మచెరువులో గుర్రపుడెక్క పేరుకుపోవడంతో దోమల బెడద తీవ్రంగా ఉందని, దీంతో కాలనీవాసులు రోగాలబారిన పడుతున్నారని తెలిపారు. ఎంటమాలజీ అధికారులు దోమల బెడదను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



నీటిసమస్యలు పరిష్కరించాలని జలమండలి జీఎం ప్రభాకర్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న మూసాపేట కార్పొరేటర్ మహేందర్

నీటి సమస్యలు తీర్చండి

మూసాపేట పరిధిలో ఉన్న కాలనీలలో నీటి ఇబ్బందులు పరిష్కరించాలని కోరుతూ కూకట్‌పల్లి జలమండలి జనరల్ మేనేజర్ ప్రభాకర్‌రావుకు మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ వినతిపత్రం అందజేశారు. కొన్ని చోట్ల కలుషితనీరు వస్తుందని, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మల్లేశ్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి, మహిళామోర్చా జానకి, రాజేశ్వరి

పార్కులో పెండింగ్ పనులను పూర్తిచేయండి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఓల్డుబోయిన్‌పల్లి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి అటకెక్కిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం ఆయన ఓల్డుబోయిన్‌పల్లి డివిజన్‌లో కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మాయాదవ్, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. మొదట అంజయ్యనగర్ కనకదుర్గ ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రాజరాజేశ్వరీ నగర్‌లో ఉన్న హెచ్ఏఎల్ పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో పార్కుల అభివృద్ధికి నిధులను కేటాయించి అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పార్కులను పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. ఓల్డుబోయిన్‌పల్లిలో ఉన్న ఒకే ఒక్క పార్కు హెచ్ఏఎల్ పార్కని, గతంలో చిన్నారులు, సీనియర్ సిటిజన్లు ఉదయం, సాయంత్రం సమయంలో వాకింగ్ కోసం, ఆటలాడేందుకు వచ్చేవారని ప్రస్తుతం ఆ పార్కులో పనులన్నీ పెండింగ్‌లో పడి దయనీయంగా మారిందన్నారు. అధికారులు స్పందించి పార్కులో పెండింగ్‌లో ఉన్న పనులు సకాలంలో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి సర్కిల్ ఈఈ గోవర్ధన్‌గౌడ్, డివిజన్ ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, జలమండలి మేనేజర్ తేజ, డివిజన్ నాయకులు నరేందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్, మక్కల నర్సింగ్‌రావు, హెచ్ఏఎల్ కాలనీ కమిటీ సభ్యులు, అంజయ్యనగర్ కమిటీ వాసులు పాల్గొన్నారు.



అంజయ్యనగర్‌లో కమ్యూనిటీ హాలు నిర్మించాలని ఎమ్మెల్యే కృష్ణారావుకు వినతి పత్రం అందజేస్తున్న అంజయ్యనగర్ వాసులు

అంజయ్యనగర్‌లో కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయండి

ఓల్డుబోయిన్‌పల్లి హస్మత్‌పేట అంజయ్యనగర్‌లో కమ్యూనిటీ హాలును ఏర్పాటు చేయాలని అంజయ్యనగర్‌కు చెందిన స్థానిక నాయకులు ఎమ్మెల్యే కృష్ణారావుకు వినతి పత్రం అందజేశారు. వేలాది మంది పేదలు నివాసముంటే అంజయ్యనగర్‌లో కమ్యూనిటీ హాలులేక పోవడంతో ఇబ్బంది పడాల్సి వస్తుందని వారంతా ఎమ్మెల్యేకు విన్నవించారు.

జేఎన్‌టీయూలో నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు శిక్షణా తరగతులు

కేపీ హెచ్‌బీకాలనీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు టెక్నాలజీని ఉపయోగిస్తూ త్వరితగతిన పనులు పూర్తిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జేఎన్‌టీయూ వీసీ టీకేకే రెడ్డి అన్నారు. ఈ మేరకు యూజీసీ మాలవ్య మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాంను సోమవారం రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావులతో కలిసి వీసీ ప్రారంభించారు. కంప్యూటర్, ఆడిట్, బడ్జెట్, ఖర్చుల నిర్వాహణ, కొనుగోలు విధానాలు, సేవా నియమాలు, పెన్షన్ లెక్కలు, ఆర్టీఏ సేవల గురించి నాన్‌టీచింగ్ స్టాఫ్ అప్‌డేట్ చేసుకునేందుకు ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు రోజుల పాటు జరిగే శిక్షణా తరగతుల్లో ఉద్యోగులు వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డా.ఎం.సుష్మా, కో-ఆర్డినేటర్ డా. మెరుగు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వీసీ టీకేకే రెడ్డి

ఒంటరి జీవితంపై విరక్తితో ఆత్మహత్య

రాయదుర్గం, మార్చి3(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కేసును రాయదుర్గం పోలీసులు ఒక్క రోజులోనే ఛేదించారు. ఒంటరి జీవితంపై విరక్తితో చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మహాప్రస్థానం ముందున్న అటవీప్రాంతం నుంచి దుర్వాసన రావడంతో అటుగా వెళ్లేవారు.. నిర్మానుష్య ప్రాంతంలో కుళ్లిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు దర్యాప్తు ప్రారంభించారు. ఆ మృతదేహం ఆసిఫ్‌నగర్‌కు చెందిన కోటపల్లి కిషన్‌రాజు(63)గా గుర్తించారు. కిషన్‌రాజు భార్య 8ఏళ్ల క్రితం చనిపోగా కుమార్తెల వివాహాలు కావడంతో ఒంటరిగా ఉంటున్నాడు. దీంతో ఒంటరి జీవితంపై విరక్తి చెందిన కిషన్‌రావు జనవరి 23న తన పెద్దకుమార్తె వద్దకు వెళ్లి తాను కొద్దిరోజులు దూరంగా వెళ్తున్నా.. తన కోసం వెతకవద్దని చెప్పాడు. తన సెల్‌ఫోన్‌ను స్కూటీ డిక్కీలో పెట్టి స్కూటీని కుమార్తె వద్ద వదిలేశాడు. అనంతరం రాయదుర్గం వచ్చి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా సుమారు 40రోజుల క్రితమే ఉరివేసుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో గృహిణి ఆత్మహత్య

రాయదుర్గం, మార్చి3(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగుచూసింది. పోలీసులు వివరాలప్రకారం... తోడుమామిడి గ్రామం మర్పల్లిమండలం, వికారాబాద్ జిల్లాకు చెందిన కమలపాలెం దేవిక (25) నిజామాబాద్‌కు చెందిన సద్గురు శరత్‌చంద్ర రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి వారు రాయదుర్గం ప్రశాంత్‌హిల్స్‌లోని తన ప్లాట్‌లో నివసిస్తూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. కాగా ఆదివారం రాత్రి భార్యాభర్తలిద్దరు గొడవ పడ్డారు. రోజు ఉద్యోగానికి వెళ్లే మాదిరిగానే సోమవారం ఉదయం 10.30గంటలకు శరత్‌చంద్ర దేవికారాణి నిద్రిస్తున్న గది తలుపు తట్టగా తలుపు తీయలేదు. దీంతో శరత్‌చంద్ర తలుపులు బద్దలుకొట్టి చూసేసరికి దేవికారాణి చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతురాలి బంధువులు భర్తే హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఏఎస్‌రావునగర్, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన కుషాయిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం..బోడుప్పల్ నివాసి లింగరపు ఆంజనేయులు గౌడ్(31) ఆదివారం సాయంత్రం యాప్రాల్‌లో తన స్నేహితుడి ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లాడు. రాత్రి 12.30 గంటలకు ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తుండగా ఎన్ఎఫ్‌సీ వద్ద వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆంజనేయులుగౌడ్ తలకు తీవ్రగాయం కావడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సీసీ కెమెరాలను ప్రారంభించిన అనంతరం కమిటీ సభ్యులతో ఏసీపీ హనుమంతరావు, సీఐ నర్సింహరాజు

సీసీ కెమెరాలతో సంఘ విద్రోహుల ఆటకట్టు

- ● బాలానగర్ ఏసీపీ హనుమంతరావు

బాలానగర్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించి దొంగతనాలు, సంఘ విద్రోహక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారి ఆటకట్టించ వచ్చని బాలానగర్ ఏసీపీ హనుమంతరావు అన్నారు. సోమవారం బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధి రాజూకాలనీలోని ఎలిమ్‌ఎంబీ చర్చి కమిటీ వారు ఏర్పాటుచేసిన 13 సీసీటీవీ కెమెరాలను బాలానగర్ సీఐ నర్సింహరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, కాలనీ సంక్షేమ సంఘాలు, ఇంటి యజమానులు సీసీ కెమెరాల వ్యవస్థను ఏర్పాటు చేసుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. సీఐ నర్సింహరాజు మాట్లాడుతూ, సంఘ విద్రోహక శక్తులు, అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే డయల్ 100 లేదా, 9490617444 నెంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జైపాల్, జ్యోతిబాబు, పరంజ్యోతి(సోను), సందీప్, రవికుమార్, రాహుల్ పాల్గొన్నారు.

స్నేహితుడి అన్న పెళ్లికి వచ్చి.. తిరిగిరాని లోకాలకు

- ● బైక్ అదుపుతప్పి యువకుడి మృతి.. మరొకరికి తీవ్రగాయాలు
- ● కూకట్‌పల్లి శాంతినగర్‌కు చెందిన వారిగా గుర్తింపు



మృతి చెందిన సాయినిఖిల్(ఫైల్)

నర్సాపూర్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): తన స్నేహితుడి అన్న పెళ్లికి వచ్చి తిరుగు ప్రయాణం అవుతున్న ఇద్దరు స్నేహితుల బైక్ అదుపుతప్పి బోల్తా పడటంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి తీవ్ర గాయాలకు గురైన ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ సమీపంలో జాతీయరహదారిపై అయ్యప్ప ఆలయం సమీపంలో చోటు చేసుకుంది. ఎస్ఐ లింగం వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి శాంతినగర్‌లో నివసించే సాయినిఖిల్ (21), మరో స్నేహితుడు మనీష్‌లు ఒకే బైక్‌పై ఆదివారం ఉదయం మెదక్‌లో తమ స్నేహితుడి అన్న పెళ్లికి హాజరై రాత్రి తిరుగు ప్రయాణం అవుతున్న క్రమంలో 11 గంటల సమయంలో నర్సాపూర్ సమీపంలోని అయ్యప్పఆలయం వద్ద మూలమలుపు వద్ద అదుపుతప్పి బైక్ పల్టీకొట్టింది. దీంతో సాయినిఖిల్ అక్కడికక్కడే మృతి చెందగా మనీష్‌కు తీవ్రగాయాలు కాగా నర్సాపూర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స నిర్వహించి పరిస్థితి విషమంగా ఉండటంతో సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. కాగా సోమవారం సాయినిఖిల్ మృతదేహానికి నర్సాపూర్ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుని తండ్రి రవి దుబాయ్‌లో ఉపాధి కోసం వెళ్లగా సాయినిఖిల్ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు బంధువులు పేర్కొన్నారు.

గంజాయి సేవిస్తున్న ఏడుగురి అరెస్టు

- ● 20 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం

హైదర్‌నగర్, మార్చి3(ఆంధ్రజ్యోతి): గంజాయి సేవిస్తున్న ఏడుగురిని అరెస్టు చేసిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం... నిజాంపేట రోడ్డులో ఏడుగురు గంజాయి సేవిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడిచేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 20 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయినవారిలో వంశీరాజు, కె.శరత్, వీరమోహన్, కె.కాళీశంకర్, వి.వెంకటేష్‌రెడ్డి, వెంకటదుర్గాసాయి, కె.దేవీ మణిప్రసాద్ ఉన్నారు. వారు ప్రదీప్, సీహెచ్ సుదేష్ నుంచి గంజాయి కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవనం పైనుంచి ఇటుకలు పడి కారు ధ్వంసం

- ● స్లాబ్ కూలిందేమోనని భయంతో జనం పరుగులు



నిర్మాణంలో ఉన్న భవనంపై నుంచి ఇటుకలు పడి దెబ్బతిన్న కారు

కేపీ హెచ్‌బీకాలనీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో ఓ భవనం పైనుంచి ఇటుకలు జారిపడి పక్కనే పార్క్ చేసి ఉన్న కారుపై పడ్డాయి. కేపీహెచ్‌బీ కన్యకాపరమేశ్వరి ఆలయం రోడ్డులో హెచ్ఐజీ భవనం నిర్మాణంలో ఉంది. సోమవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఐదో అంతస్తు నుంచి ఇటుకలు కింద పడ్డాయి. దీంతో పరిసర ప్రాంత ప్రజలు ఒక్కసారిగా భయంతో వణికిపోయారు. స్లాబ్ కూలిందేమోనని జనం గుమిగూడారు. తీరా చూస్తే కారు మాత్రమే దెబ్బతిన్నదని తెలుసుకొని ఊపిరి పీల్చుకున్నారు. సాయంత్రం ఐదు గంటల తర్వాత పనులు జరగడం ఏంటి? భద్రతా ప్రమాణాలను పర్యవేక్షించాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులకు లేదా? నిత్యం రద్దీగా ఉండే రోడ్డులో ఇటుకరాళ్లు కారుపై పడ్డాయి సరే.. జనంపై పడితే పరిస్థితి ఏంటి? ప్రాణ, ఆస్తి నష్టాలకు బాధ్యత ఎవరు వహిస్తారని జనం చర్చించుకుంటున్నారు. సమాచారం అందుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. భవన నిర్మాణ బాధ్యతలు చూస్తున్న వ్యక్తితో పాటు కారు డ్రైవర్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు.

ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్



రాయదుర్గం, మార్చి3(ఆంధ్రజ్యోతి): భారత జాతీయ కాంగ్రెస్ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శ్రీరామ్‌యాదవ్‌ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు యాడవల్లి వెంకటస్వామి తెలిపారు. హెచ్‌సీయూలో పీహెచ్‌డీ పూర్తిచేసిన శ్రీరామ్ విద్యార్థుల సంక్షేమానికి కృషిచేస్తూ ఎన్ఎస్‌యుఐలో క్రియాశీలకంగా వ్యవహరించాడు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ, అందరికి విద్య, సామాజిక న్యాయం అనే సిద్ధాంతాలతో ముందుకు సాగుతూ ఎన్ఎస్‌యుఐని రాష్ట్రంలో విద్యార్థులందరికి చేరువయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.

లౌడ్ స్పీకర్ల వినియోగానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

హైదరాబాద్ సిటీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో పరిధిలో లౌడ్ స్పీకర్ల వినియోగానికి సంబంధించి లైసెన్సులు కావాల్సిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సైబరాబాద్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. లౌడ్ స్పీకర్లు వినియోగించేవారు, విక్రయించే వారు హైదరాబాద్ సిటీ లౌడ్‌స్పీకర్ రూల్ 1963 ప్రకారం కచ్చితంగా నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. లైసెన్సులు కావాల్సిన వారు (www.cyberabadpolice.gov.in) వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లైసెన్సులు పొందిన తర్వాతే వాటి వినియోగం లేదా విక్రయాలు చేపట్టాల్సి ఉంటుందని, మరిన్ని వివరాలకు సైబరాబాద్ పోలీసులను సంప్రదించాలని తెలిపారు.



కళాశాల యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు ఇప్పిస్తున్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్, నాయకులు

ఇంటర్ విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వకుంటే ఆందోళన

హైదర్‌నగర్, మార్చి3 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షల సందర్భంగా విద్యార్థులకు పరీక్షలు రాయకుండా హాల్ టిక్కెట్లు ఇవ్వడం లేదని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చారని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ అన్నారు. దీంతో ఆయన నాయకులతో కలిసి వివిధ ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలను కలిసి విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు ఇప్పించినట్లు ఆయన తెలిపారు. ఏ ఒక్క విద్యార్థికి హాల్‌టిక్కెట్ ఇవ్వకున్నా తాము ఆందోళన చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు అడ్డుపడకుండా పరీక్షలు సజావుగా రాసే విధంగా ఫీజుల కోసం హాల్ టిక్కెట్లు ఆపవద్దని.. సహకరించాలని కళాశాలల యాజమాన్యాలను కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు సాయి, రామకృష్ణ, ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు పెత్తరి రమేష్, చందు, శ్యామ్ పాల్గొన్నారు.



ఎస్‌జాట్ డైరీని అందిస్తున్న క్రీడా పాత్రికేయులు

ఐపీఎల్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు : జగన్‌మోహన్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హైదరాబాద్‌లో ఆతిథ్యం ఇవ్వనున్న ఐపీఎల్ మ్యాచ్‌లకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు వెల్లడించారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఉపాధ్యక్షుడు దల్జీత్ సింగ్, సంయుక్త కార్యదర్శి బసవరాజు, కౌన్సిలర్ సునీల్ అగర్వాల్‌తో ఏర్పాట్లపై జగన్‌మోహన్ రావు చర్చించారు. త్వరలో సన్‌రైజర్స్ జట్టు యాజమాన్యంతో సమన్వయ సమావేశం నిర్వహించి, అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఎస్‌జాట్ 2025 వార్షిక డైరీలను జగన్‌మోహన్ రావు, హెచ్‌సీఏ కార్యవర్గ సభ్యులకు ఆ సంఘం ప్రతినిధులు అందించారు. కార్యక్రమంలో ఎస్‌జాట్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి రాజశేఖర్, సునీల్ గౌడ్, అనిల్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఇదేమి నిర్లక్ష్యం..!

గట్టుపై వేసిన గుర్రపుడెక్కను తొలగించని వైనం



చెరువులో పడిన గుర్రపుడెక్క

గచ్చిబౌలి, మార్చి3 (ఆంధ్రజ్యోతి): సాక్షాత్తూ నగర మేయర్ విజయలక్ష్మి నల్లగండ్ల చెరువు వద్ద గుర్రపుడెక్కను తొలగించాలని అధికారులను ఆదేశిస్తే ఆ విషయంలో నిర్లక్ష్యం చేశారు. దీనిని వెంటనే తొలగించాలని గత నెల 24న శేరిలింగంపల్లి పరిధిలో మేయర్ పర్యటన సందర్భంగా నల్లగండ్ల చెరువును పరిశీలించారు. గట్టున వేసిన గుర్రపుడెక్కను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. గట్టున వేసిన గుర్రపుడెక్క ఎండిపోయి తిరిగి చెరువులోనే పడిపోయింది. తిరిగి మళ్లీ అది ప్రాణం పోసుకుంటుంది. అధికారుల పనితీరు ఈ విధంగా ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.


సెక్యూరిటీ గార్డుల నియామకం



నల్లగండ్ల పెద్దచెరువు వద్ద విధుల్లో సెక్యూరిటీ గార్డులు

గచ్చిబౌలి, మార్చి3(ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు నల్లగండ్ల పెద్దచెరువు వద్ద అధికారులు సెక్యూరిటీ గార్డులను నియమించారు. శేరిలింగంపల్లి మండలంలో చెరువులు, కుంటల పరిరక్షణకు అధికారులు ఎత్తైన నిచ్చెనలు ఏర్పాటు చేశారు. కానీ కాపలాదారులను నియమించలేదు. దీంతో అవి నిరుపయోగంగా మారాయని ఫిబ్రవరి 10న ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు ఇటీవల సెక్యూరిటీ గార్డులను నియమించారు.

బోరుబావిలో మురుగునీరు!



బోరులో నుంచి వచ్చిన మురుగునీరు

గచ్చిబౌలి, మార్చి3(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్ డివిజన్ మార్తాండ్‌నగర్‌లో బోరుబావిలో మురుగునీరు వస్తుందని మియాపూర్ మెట్రోవాటర్ జనరల్ మేనేజర్‌కు మార్తాండ్‌నగర్ వాసులు ఫిర్యాదు చేశారు. మార్తాండ్‌నగర్‌లోని రోడ్డు నెంబర్ 5,6లోని ఇళ్లలో సుమారు 50 ఇళ్లలోని బోరుబావుల్లో డ్రైనేజీ నీరు వస్తుందని, ఇలా 15రోజులుగా జరుగుతుందని వివరించారు. అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. 1000, 15,000 అడుగుల బోరుల్లో కూడా డ్రైనేజీ నీరు రావడంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు మెట్రోవాటర్‌వర్క్స్ అధికారులు కాలనీకి వెళ్లి పరిశీలిస్తున్నట్లు తెలిపారు. డ్రైనేజీ నీరు రావడం తమకు అంతుపట్టడం లేదని, దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తామని మెట్రోవాటర్ వాటర్స్ అధికారులు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, మార్చి3 (ఆంధ్రజ్యోతి): మంగళవారం ఉదయం 11నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జయభేరి ఎన్‌క్లేవ్, ఎస్కిస్టాప్ కళాశాల, అంబిక సూపర్‌మార్కెట్ పెద్దమ్మటెంపుల్, బీఎన్ చౌరస్తా, వెంకటేశ్వరస్వామి టెంపుల్ ప్రాంతాల్లో మంజీర డైమండ్‌హిల్స్ పరిధిలో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు జర్నలిస్టుల కాలనీ, ఫైర్‌స్టేషన్‌లో విద్యుత్ ఉండదు.

ఇష్టారాజ్యంగా బోర్‌వెల్ తవ్వకాలు..!

అడుగంటిపోతున్న భూగర్భ జలాలు ● కేపీహెచ్‌బీలో బోర్లలో నీరు రాక ప్రజల అవస్థలు



కేపీహెచ్‌బీ ఫంక్షన్ హాల్ సమీపంలో తాజాగా బోర్ వెల్ వేస్తున్న పాత అపార్ట్‌మెంట్ వాసులు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : ఇంటింటా బోర్‌వెల్ వేస్తుండడంతో కేపీహెచ్‌బీకాలనీలో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. ఆసియా ఖండలోనే అతిపెద్ద కాలనీగా పేరుగాంచిన కేపీహెచ్‌బీలో తాగునీటికి కటకట నెలకొంది. దీంతో జనాభాకు అనుగుణంగా తాగునీటిని సరఫరా చేయడంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డు చేతులు ఎత్తేసిందనే చెప్పవచ్చు. ఒకప్పుడు వేలల్లో ఉండే జనాభా ప్రస్తుతం లక్షకు పైగా పెరగడంతో అందుకు తగినట్లుగా సురక్షితమైన నీరు అందించలేకపోతున్నారన్న విమర్శలు సర్వత్రా విన్పిస్తున్నాయి. 2014 వరకు ఒక్కో ఇంటిలో రెండు లేదా మూడు కుటుంబాలు మాత్రమే ఉండేవి. తాజాగా అపార్ట్‌మెంట్ కల్చర్‌తో అదే 66,111, 311 గజాల్లో 7-12 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వేసవి కావడంతో బోర్లు ఎండిపోవడంతో జలమండలి సరఫరా చేసే నీరు ఏ మాత్రం సరిపోవడం లేదు.

బోర్ లేని ఇల్లే ఉండదు

కేపీహెచ్‌బీలో బోర్‌వెల్ లేకుండా ఇల్లు కట్టే పరిస్థితి లేదనే చెప్పవచ్చు. ఈడబ్ల్యూఎస్ 66 గజాలయినా, ఎంఐజీ 111 గజాలు అయినా బోర్ వేయడం కామన్ అయిపోయింది. కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1 నుంచి కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ వరకు ఎక్కడ చూసినా కొత్తగా బోర్‌వెల్ వేయడం లేదా పాత బోర్‌ను రిపేర్ చేయడం కన్పిస్తుంది. రెవెన్యూ అనుమతుల మేర బోర్‌వెల్ వేయాల్సి ఉన్నా.. ఆమ్యామ్యాలకు అలవాటుపడిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో ఇష్టారాజ్యంగా బోర్‌వెల్ తవ్వకాలు జరుగుతున్నాయి. కొత్తగా ఎవరైనా బోర్ వేస్తే ఆ సమీప బోర్లు పని చేయడం లేదు.



భువన విజయం గ్రౌండ్ ఎదురుగా ఓ వీధిలో బోర్‌వెల్‌కు మరమ్మతులు

ఒక్కో కుటుంబంపై రూ.2వేలు భారం

ఎప్పుడు ఏప్రిల్, మే నెలలో నీటికోసం జనం అవస్థలు పడేవారు. కానీ తాజాగా ఫిబ్రవరిలోనే ట్యాంకర్లపై ఆధారపడాల్సి వచ్చిందని కేపీహెచ్‌బీ ఒకటో రోడ్డులోని ఓ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధి తెలిపారు. అద్దెలు ఏడాది లేదా రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచడం సర్వసాధారణం. కాకపోతే అపార్ట్‌మెంట్స్, వ్యక్తిగత గృహాల్లో నీటి ట్యాంకర్‌లు ఎన్ని తెప్పించుకుంటే అదంతా అక్కడ నివాసం ఉండే వారికి అదనపు భారం అవుతుంది. ఈసారి ఫిబ్రవరిలో ఒక్క కుటుంబంపై రూ.500 భారం పడగా.. మార్చి, ఏప్రిల్, మే పరిస్థితి ఈసారి రూ.2వేలకు పైనే ఉంటుందని కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లో నివాసం ఉండే శ్రీనివాస్ తెలిపారు. ట్యాంకర్ బుక్‌చేద్దామంటే 48 గంటలకు ఒకటే బుక్ అవుతుందని, ప్రైవేటు ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తుండటంతో రూ.1000 చెల్లించాల్సి వస్తుందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

గత ఏడాది కంటే 30శాతం డిమాండ్

నీటి సప్లై నిత్యం 60 ట్యాంకర్ల ద్వారా జరుగుతూనే ఉంది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే రోజుకు 120 ట్యాంకర్లు బుకింగ్ అయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి 30శాతం డిమాండ్ ఉంది. నీరు ఎంతో అమూల్యమైనది. నీటిని పొదుపుగా వాడుకోవాలి. తాగునీటిని వృథా చేస్తున్నట్లు మా దృష్టికి వస్తే వెంటనే పరిశీలించి జరిమానాలు విధిస్తాం.

\- వైష్ణవి, బాలాజీనగర్ సెక్షన్ మేనేజర్

స్నేహితుడి అన్న పెళ్లికి వచ్చి.. తిరిగిరాని లోకాలకు

● బైక్ అదుపుతప్పి యువకుడి మృతి.. మరొకరికి తీవ్రగాయాలు ● ఇద్దరూ కూకట్‌పల్లి శాంతినగర్ వారిగా గుర్తింపు



మృతి చెందిన సాయినిఖిల్

నర్సాపూర్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): తన స్నేహితుడి అన్న పెళ్లికి వచ్చి తిరుగు ప్రయాణం అవుతున్న ఇద్దరు స్నేహితుల బైక్ అదుపుతప్పి బోల్తా పడటంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి తీవ్ర గాయాలకు గురైన ఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ సమీపంలో జాతీయరహదారిపై అయ్యప్ప ఆలయం సమీపంలో చోటు చేసుకుంది. ఎస్ఐ లింగం వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి శాంతినగర్‌లో నివసించే సాయినిఖిల్ (21), మరో స్నేహితుడు మనీష్‌లు ఒకే బైక్‌పై ఆదివారం ఉదయం మెదక్‌లో తమ స్నేహితుడి అన్న పెళ్లికి హాజరై రాత్రి తిరుగు ప్రయాణం అవుతున్న క్రమంలో 11 గంటల సమయంలో నర్సాపూర్ సమీపంలోని అయ్యప్ప ఆలయం వద్ద మూలమలుపు వద్ద అదుపుతప్పి బైక్ పల్టీకొట్టింది.

దీంతో సాయినిఖిల్ అక్కడికక్కడే మృతి చెందగా మనీష్‌కు తీవ్రగాయాలు కాగా నర్సాపూర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స నిర్వహించి పరిస్థితి విషమంగా ఉండటంతో సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. కాగా సోమవారం సాయినిఖిల్ మృతదేహానికి నర్సాపూర్ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాగా మృతుని తండ్రి రవి దుబాయ్‌లో ఉపాధి కోసం వెళ్లగా సాయినిఖిల్ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు బంధువులు పేర్కొన్నారు.

మొగులమ్మ బస్తీ సమస్యలను పరిష్కరించండి



ఎమ్మెల్యే గాంధీకి వినతి పత్రం ఇస్తున్న మొగులమ్మ బస్తీ వాసులు

హైదర్‌నగర్, మార్చి3 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ మొగులమ్మబస్తీ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. సీసీరోడ్లు వేయాలని, అసంపూర్తిగా ఉన్న యూజీడీ పనులు చేపట్టాలని, తాగునీటి వ్యవస్థను మెరుగు పర్చాలని, వీధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే కాలనీలో సమస్యలు పరిష్కరిస్తామని, అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే కాలనీలో పర్యటిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బస్తీనాయకులు జాన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం కార్యాలయం ప్రారంభం

మాదాపూర్, మార్చి3(ఆంధ్రజ్యోతి): మాదాపూర్ అయ్యప్పసొసైటీలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆర్యవైశ్య సంఘం మాదాపూర్ నూతన కార్యాలయాన్ని సోమవారం డివిజన్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమావేశాలు, కుటుంబ సభ్యులతో కలిసి చర్చించుకోవడానికి అన్ని హంగులతో సంఘం కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు మామిడాల రాజు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బాల్‌రాజ్‌గుప్త, కోశాధికారి సుధాకర్‌గుప్త, మాజీ అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ



వచ్చిన ఫిర్యాదులపై ఆయా విభాగాల అధికారులతో మాట్లాడుతున్న జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి

గచ్చిబౌలి, మార్చి3 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ప్రజల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు అందాయి. లింగంపల్లి మసీద్ బండ, శేరిలింగంపల్లి, ఆదిత్యనగర్ కాలనీల్లో ఉన్న దోమల బెడదపై నివారణ చర్యలు తీసుకోవడంలేదని ఫిర్యాదు చేశారు. శ్రీరాంనగర్, ఆదిత్యనగర్‌లో వీధిదీపాలు లేవని అధికారలకు విన్నవించినా ఏర్పాటు చేయలేదని తెలిపారు. లింగంపల్లి కూరగాయల మార్కెట్‌లో జీహెచ్‌ఎంసీ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు యథేచ్ఛగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దానికి సిబ్బంది ప్రోత్సాహం కూడా ఉందని పలువురు ఫిర్యాదులు చేశారు. మరుగుదొడ్లు పనిచేయడంలేదని వాటికి తాళాలు వేస్తున్నారు. గచ్చిబౌలి, అంజయ్యనగర్, కొండాపూర్, శ్రీరానగర్‌లలో అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయని ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి ఉపకమిషనర్ ముకుంద్‌రెడ్డి మాట్లాడుతూ, వచ్చిన ఫిర్యాదులను పరిష్కారిస్తామని తెలిపారు.

చందానగర్ సర్కిల్‌లో..

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంతో పాటు శేర్‌లింగంపల్లి, చందానగర్, యూసఫ్‌గూడ సర్కిల్ కార్యాలయంలో 4, చందానగర్ సర్కిల్‌లో 3 వినతులు వచ్చాయని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్నులు, ఇంజనీరింగ్ సంబంధిత సమస్యలను వినతిపత్రం రూపంలో అందించారు. జడ్‌సీ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చందానగర్ సర్కిల్ కార్యాలయంలో డీసీ మోహన్‌రెడ్డి వినతులను స్వీకరించారు.

విజయదుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం



పూజల్లో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు

మియాపూర్, మార్చి3(ఆంధ్రజ్యోతి): మియాపూర్ హైటెన్షన్‌లైన్‌లో శ్రీవిజయదుర్గ అమ్మవారి ఆలయ 18వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో మియాపూర్, హైదర్‌నగర్ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొణిదేన కృష్ణ, విజయలక్ష్మి, రామచంద్రన్, పవన్‌కుమార్, సురేంద్రబాబు, రాంబాబు, మల్లికా, ఉమ, సంతోష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో కార్పొరేటర్ పాదయాత్ర

మియాపూర్ విడియా కాలనీ, డాక్టర్స్ కాలనీలో సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జీహెచ్‌ఎంసీ అధికారులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలిసి సోమవారం కార్పొరేటర్ శ్రీకాంత్ పాదయాత్ర చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీల్లో ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరించడంతో పాటు అభివృద్ధి పనులు పూర్తిచేస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీల వాసులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, రాములు, రమేష్, సుప్రజ, శ్రీనివాస్, జగన్, సర్వోత్తమ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు శిక్షణా తరగతులు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు టెక్నాలజీని ఉపయోగిస్తూ త్వరితగతిన పనులు పూర్తిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జేఎన్‌టీయూ వీసీ టీకేకే రెడ్డి అన్నారు. ఈ మేరకు యూజీసీ మాలవ్య మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాంను సోమవారం రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావులతో కలిసి వీసీ ప్రారంభించారు. కంప్యూటర్, ఆడిట్, బడ్జెట్, ఖర్చుల నిర్వాహణ, కొనుగోలు విధానాలు, సేవా నియమాలు, పెన్షన్ లెక్కలు, ఆర్టీఏ సేవల గురించి నాన్‌టీచింగ్ స్టాఫ్ అప్‌డేట్ చేసుకునేందుకు ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు రోజుల పాటు జరిగే శిక్షణా తరగతుల్లో ఉద్యోగులు వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కన్వీనర్ డా.ఎం.సుష్మా, కో-ఆర్డినేటర్ సురేందర్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో గృహిణి ఆత్మహత్య

రాయదుర్గం, మార్చి3(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగుచూసింది. పోలీసులు వివరాలప్రకారం... తోడుమామిడి గ్రామం మర్పల్లిమండలం, వికారాబాద్ జిల్లాకు చెందిన కమలపాలెం దేవిక (25) నిజామాబాద్‌కు చెందిన సద్గురు శరత్‌చంద్ర రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి వారు రాయదుర్గం ప్రశాంత్‌హిల్స్‌లోని తన ఫ్లాట్‌లో నివసిస్తూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. కాగా ఆదివారం రాత్రి భార్యాభర్తలిద్దరు గొడవ పడ్డారు. రోజు ఉద్యోగానికి వెళ్లే మాదిరిగానే సోమవారం ఉదయం 10.30గంటలకు శరత్‌చంద్ర దేవికారాణి నిద్రిస్తున్న గది తలుపు తట్టగా తలుపు తీయలేదు. దీంతో శరత్‌చంద్ర తలుపులు బద్దలుకొట్టి చూసేసరికి దేవికారాణి చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతురాలి బంధువులు భర్తే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఒంటరి జీవితంపై విరక్తితో ఆత్మహత్య

రాయదుర్గం, మార్చి3(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కేసును రాయదుర్గం పోలీసులు ఒక్క రోజులోనే ఛేదించారు. ఒంటరి జీవితంపై విరక్తితో చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మహాప్రస్థానం ముందున్న అటవీప్రాంతం నుంచి దుర్వాసన రావడంతో అటుగా వెళ్లేవారు.. నిర్మానుష్య ప్రాంతంలో కుళ్లిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు దర్యాప్తు ప్రారంభించారు. ఆ మృతదేహం ఆసీఫ్‌నగర్‌కు చెందిన కోటపల్లి కిషన్‌రాజు(63)గా గుర్తించారు. కిషన్‌రాజు భార్య 8ఏళ్ల క్రితం చనిపోగా కుమార్తెల వివాహాలు కావడంతో ఒంటరిగా ఉంటున్నాడు. దీంతో ఒంటరి జీవితంపై విరక్తి చెందిన కిషన్‌రావు జనవరి 23న తన పెద్దకుమార్తె వద్దకు వెళ్లి తాను కొద్దిరోజులు దూరంగా వెళ్తున్నా.. తన కోసం వెతకవద్దని చెప్పాడు. తన సెల్‌ఫోన్‌ను స్కూటీ డిక్కీలో పెట్టి స్కూటీని కుమార్తె వద్ద వదిలేశాడు. అనంతరం రాయదుర్గం వచ్చి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా సుమారు 40రోజుల క్రితమే ఉరివేసుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

గంజాయి సేవిస్తున్న ఏడుగురి అరెస్టు

20 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం

హైదర్‌నగర్, మార్చి3(ఆంధ్రజ్యోతి): గంజాయి సేవిస్తున్న ఏడుగురిని అరెస్టు చేసిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం... నిజాంపేట రోడ్డులో ఏడుగురు గంజాయి సేవిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడిచేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 20 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయినవారిలో వంశీర్‌రాజు, కె.శరత్, వీరమోహన్, కె.కాశీశంకర్, వి.వెంకటేష్‌రెడ్డి, వెంకటదుర్గాసాయి, కె.దేవీ మణిప్రసాద్ ఉన్నారు. వారు ప్రదీప్, సీహెచ్ సుదేష్ నుంచి గంజాయి కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవనం పైనుంచి ఇటుకలు పడి కారు ధ్వంసం

● స్లాబ్ కూలిందేమోనని భయంతో జనం పరుగులు



భవనంపై నుండి ఇటుకలు పడి దెబ్బతిన్న కారు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో ఓ భవనం పైనుంచి ఇటుకలు జారిపడి పక్కనే పార్క్ చేసి ఉన్న కారుపై పడ్డాయి. కేపీహెచ్‌బీ కన్యకాపరమేశ్వరి ఆలయం రోడ్డులో హెచ్ఐజీ భవనం నిర్మాణంలో ఉంది. సోమవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఐదో అంతస్తు నుంచి ఇటుకలు కింద పడ్డాయి. దీంతో పరిసర ప్రాంత ప్రజలు ఒక్కసారిగా భయంతో వణికిపోయారు. స్లాబ్ కూలిందేమోనని జనం గుమిగూడారు. తీరా చూస్తే కారు మాత్రమే దెబ్బతిన్నదని తెలుసుకొని ఊపిరి పీల్చుకున్నారు. సాయంత్రం ఐదు గంటల తర్వాత పనులు జరగడం ఏంటి? భద్రతా ప్రమాణాలను పర్యవేక్షించాల్సిన బాధ్యత జీహెచ్‌ఎంసీ అధికారులకు లేదా? నిత్యం రద్దీగా ఉండే రోడ్డులో ఇటుకరాళ్లు కారుపై పడ్డాయి సరే.. జనంపై పడితే పరిస్థితి ఏంటి? ప్రాణ, ఆస్తి నష్టాలకు బాధ్యత ఎవరు వహిస్తారని ప్రజలు చర్చించుకుంటున్నారు. సమాచారం అందుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

నారు పోశారు..
నీరు పోసేదెవరు?

- డివైడర్ల మధ్యలో మొక్కలకు నీరుపోయడం కష్టతరంగా మారిన వైనం
- టెండర్లను పిలిచినా స్పందించని కాంట్రాక్టర్లు
- రీటెండర్ పిలవాలని విన్నవించినా స్పందించని ఉన్నతాధికారులు



ఐడీపీఎల్ నుంచి సూరారం రోడ్డు డివైడర్ మధ్యలో ఎండుతున్న మొక్కలు, పేరుకున్న చెత్త

కుత్బుల్లాపూర్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): నగరంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఇందులో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన రహదారులకు డివైడర్ల మధ్యలో అందమైన మొక్కలతో పాటు పూలు, గడ్డి మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టింది. అయితే మొక్కలను నాటడం, వాటిని పరిరక్షించే బాధ్యతను మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధ్వర్యంలో సీఆర్ఎంపీ సంస్థకు గతంలో అప్పగించగా బాధ్యతను తీసుకుంది. ఐడీపీఎల్ చౌరస్తా నుంచి సూరారం కట్టమైసమ్మ వరకు 7 కిలోమీటర్ల మేర సుమారుగా 16 వేల మొక్కలు, షాపూర్‌నగర్‌లోని ఉషోదయ చౌరస్తా నుంచి గాజులరామారంలోని శ్రీచిత్తారమ్మ దేవాలయం వరకున్న డివైడర్ మధ్యలో సుమారు మూడు కిలోమీటర్ల దూరంలోని డివైడర్ మధ్యలో 12 వేల మొక్కలను నాటించారు. దీనిలో భాగంగా మొక్కలను అందంగా కత్తిరించడం, నీరు పోయడం సీఆర్ఎంపీ నిధులతో పరిరక్షించేవారు. అయితే డిసెంబరుకి టెండరు గడువు ముగియడంతో సదరు సంస్థ తప్పుకుంది. రెండు నెలలు గడిచి మూడవ నెల ప్రారంభమైనప్పటికీ జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఆ బాధ్యతలను ఎవరికీ అప్పగించలేదు. దీంతో అప్పటి నుంచి ఆ చెట్లకు నీరు పోయడం, అందంగా మార్చే ప్రక్రియకు బ్రేక్ పడింది.

మున్సిపల్ అధికారులే దిక్కు..

ఎండలు ముదురుతుండటంతో మొక్కలు చనిపోతాయనే ఉద్దేశంతో పార్కులు, ఇతర ప్రాంతాల్లో నీటిని పోసే ట్యాంకర్లలో కొన్ని ట్యాంకర్లను ఇటువైపు మళ్లించి మున్సిపల్ అధికారులు మొక్కలకు నీటిని పోయిస్తున్నారు. కానీ మొక్కలను అందంగా తీర్చిదిద్దే ప్రక్రియ మాత్రం నిలిచింది. ఈ బాధ్యతను తీసుకోవడం వల్ల ఒత్తిడి పెరిగిందని మున్సిపల్ అధికారులు అనుకుంటున్నట్టు సమాచారం.

తక్కువ నగదు ఇస్తుండటంతోనే..

ట్యాంకర్‌తో పాటు డ్రైవర్ కూలీ, వెనకాల ఒక కూలీకి జీతాలు ఇవ్వాల్సి ఉంటుంది. మొక్కలకు నీటిని పోస్తే ఒక స్క్వేర్ ఫీట్‌కు ఒక మొక్కను నాటడంతో పాటు ఒక్కో మొక్కకు 5 లీటర్ల నీటిని పోయాలి. ఇలా కిలోమీటర్‌కు సుమారు 800 మొక్కలు నాటించి నీటిని పోసి, సంరక్షించాలి. ప్రభుత్వం ఒక్కో ట్యాంకర్‌కు రూ.678 లు మాత్రమే అందజేస్తుంది. నీరు, డ్రైవర్, డీజిల్, ఒక కూలీతో పాటు, కనీసం నెలకు ఒకసారి మొక్కలను అందంగా కత్తిరించే కూలీలకు ఇచ్చేందుకు సదరు నగదు సరిపోవడంలేదని సమాచారం. రూ.678 కంటే ఎక్కువగా పెంచితే బాగుంటుందని కొందరు కాంట్రాక్టర్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడంతో టెండర్లను వేసేందుకు ముందుకు రావడంలేదని విశ్వసనీయవర్గాల సమాచారం.

ఉన్నతాధికారుల సూచనతో ముందుకెళతాం



డివైడర్ల మధ్యలోని మొక్కలకు నీటిని పోసేందుకు గతంలో ఓ సంస్థ టెండర్లకు దక్కించుకోగా డిసెంబరుతో వారి సమయం ముగిసింది. జనవరి నుంచి మేము నీటిని పోయిస్తున్నాం. వీటి నిర్వహణకు టెండర్లను పిలువగా ఎవరూ రాలేదు. త్వరలోనే ఆ ప్రక్రియపై ఉన్నతాధికారుల సూచనతో ముందుకెళతాం.

- విజయరాణి, సర్కిల్ మేనేజర్, గాజులరామారం,



బ్యాంక్‌కాలనీలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేస్తున్న కాలనీవాసులు

ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు

కుత్బుల్లాపూర్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు వారానికి ఒకరోజు ప్రజావాణిని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి అన్ని శాఖల అధికారులు ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణిని నిర్వహించారు. గాజులరామారం సర్కిల్ పరిధిలోని జంగంబంధం చెరువు స్థలంలో ప్రహరీని నిర్మిస్తున్నారని, మహదేవపురంలోని ఓపెన్ ప్లాట్‌లో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని నాలాలను ఆక్రమించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు వెలుస్తున్నాయని ఆరు ఫిర్యాదులతో పాటు మరో ఫిర్యాదు వచ్చింది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులకు త్వరలోనే పరిష్కారం చూపుతామని ఉప కమిషనర్లు తెలిపారు.



జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పక్కన ఉన్న బస్టాప్‌లో ప్రమాదకరంగా ఉన్న పైపులు

అధ్వానంగా బస్టాప్‌లు

జీడిమెట్ల, మార్చి3(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల బస్ డిపో పరిధిలో బస్టాప్‌ల దుస్థితి అధ్వానంగా మారింది. అసలే వేసవి కావడంతో కొన్ని ప్రాంతాల్లో కనీసం నిలబడటానికి నీడలేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కూర్చోవడానికి బల్లలు కూడా లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాక బస్టాప్‌లలో వ్యాపార కేంద్రాలు నిర్వహిస్తున్నారు. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న బస్టాప్‌లో పైపులు అడ్డంగా వేసి నెలలు గడుస్తోంది. బస్సులు వచ్చినప్పుడు హడావుడిగా పరుగెత్తి అనేకమంది ఈ పైపుల మధ్యలో పడిపోతున్నారు. అధికారులు వెంటనే ఈ పైప్‌లను తొలగించటానికి చర్యలు తీసుకోవాలి.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



బొందలగడ్డ రోడ్డులో తొలగించిన చెత్త

చెత్త తొలగించిన అధికారులు

షాపూర్‌నగర్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ఈ రోడ్డులో నడిచేదేలా అనే శీర్షికతో సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నెహ్రూనగర్, హెచ్ఏఎల్ కాలనీని కలిపే బొందలగడ్డ రోడ్డులో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఇకపై చెత్తవేయకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న శ్రీశైలంగౌడ్

ప్రజా సంక్షేమానికి పెద్దపీట: మాజీ ఎమ్మెల్యే

షాపూర్‌నగర్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో నియోజకవర్గంలోని సమస్యలను నాయకులను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తుందన్నారు. మహిళల అభ్యుదయం కోసం కట్టుబడి ఉందన్నారు. నియోజకవర్గంలో ఉన్న స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమసంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరమ్మతులు చేయాలి

కుత్బుల్లాపూర్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని డీనగర్‌లో భాగ్యరథి జూనియర్ కళాశాల వద్ద పైప్‌లైన్ లీకవుతూ నీరంతా రోడ్డుపై కిలోమీటర్ మేర పారుతోంది. నీటిని విడుదల చేసిన ప్రతిసారి ఇలాగే జరుగుతోందని, జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మాంగల్య షాపింగ్‌మాల్ నుంచి డీనగర్ కమాన్ మీదుగా కాలనీ లోపలి భాగంలోని రోడ్డంతా నీటితో దర్శనమిస్తుంది. దీంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వేసవికాలం కావడంతో నీటికొరత లేకుండా ఉండేందుకు ముందస్తుగా మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



భాగ్యరథి కళాశాల వద్ద లీకవుతున్న తాగునీరు

అధికారుల కనుసన్నల్లోనే.. అక్రమ రీఫిల్లింగ్

పేట్‌బషీరాబాద్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): అక్రమ రీఫిల్లింగ్ దందా కొన్నేళ్ళుగా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దుకాణాలు, నివాసాల మధ్యే కొనసాగుతోంది. ఈ దందాకు సంబంధిత ఏజెన్సీల ఆటో డ్రైవర్‌లే కీలకంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. 14 కేజీల గృహ వినియోగ సిలిండర్ల నుంచి చిన్న సిలిండర్లలో అక్రమంగా గ్యాస్ నింపి విక్రయిస్తున్నారు. గృహ వినియోగ సిలిండర్ ధర ప్రస్తుతం రూ.855 ఉండగా కొంతమందికి సబ్సిడీ కూడా వస్తోంది. పురపాలక సంఘంలోని ప్రధాన రహదారి పక్కనే రాత్రింబవళ్ళు భవనాల్లో అక్రమ రీఫిల్లింగ్ దందా కొనసాగుతోందని అధికారులకు స్థానికులు విన్నవించుకొన్నా పట్టించుకోవడం లేదు.

గత నెల 29న దూలపల్లిలోని ఓ సైకిల్ షాపులో అక్రమంగా రీఫ్లింగ్ చేస్తుండగా ఒక్కసారిగా మంటలు సంభవించాయి. మంటల్లో రతన్‌లాల్ అనేవ్యక్తి తీవ్రగాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. జనావాసాల మధ్య చేస్తున్న అక్రమ రీఫిల్లింగ్‌తో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దందా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని బాహాటంగా చెప్పుకొంటున్నారు. ఈ ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ రీఫిల్లింగ్ స్థావరాలపై దాడి చేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.



అక్రమ రీఫిల్లింగ్‌తో మంటలు చెలరేగి కాలిబూడిదైన షాపు (ఫైల్)

అనుమానాస్పద స్థితిలో గృహిణి ఆత్మహత్య

రాయదుర్గం, మార్చి3(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగుచూసింది. పోలీసులు వివరాలప్రకారం... తోడుమామిడి గ్రామం మర్పల్లిమండలం, వికారాబాద్ జిల్లాకు చెందిన కమలపాలెం దేవిక (25) నిజామాబాద్‌కు చెందిన సద్గురు శరత్‌చంద్ర రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి వారు రాయదుర్గం ప్రశాంత్‌హిల్స్‌లోని తన ప్లాట్‌లో నివసిస్తూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. కాగా ఆదివారం రాత్రి భార్యాభర్తలిద్దరు గొడవ పడ్డారు. రోజు ఉద్యోగానికి వెళ్లే మాదిరిగానే సోమవారం ఉదయం 10.30గంటలకు శరత్‌చంద్ర దేవికారాణి నిద్రిస్తున్న గది తలుపు తట్టగా తలుపు తీయలేదు. దీంతో శరత్‌చంద్ర తలుపులు బద్దలుకొట్టి చూసే సరికి దేవికారాణి చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతురాలి బంధువులు భర్తే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఒంటరి జీవితంపై విరక్తితో ఆత్మహత్య

రాయదుర్గం, మార్చి3(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కేసును రాయదుర్గం పోలీసులు ఒక్క రోజులోనే ఛేదించారు. ఒంటరి జీవితంపై విరక్తితో చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మహాప్రస్థానం ముందున్న అటవీప్రాంతం నుంచి దుర్వాసన రావడంతో అటుగా వెళ్లేవారు.. నిర్మానుష్య ప్రాంతంలో కుళ్లిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు దర్యాప్తు ప్రారంభించారు. ఆ మృతదేహం ఆసిఫ్‌నగర్‌కు చెందిన కోటపల్లి కిషన్‌రాజు(63)గా గుర్తించారు. కిషన్‌రాజు భార్య 8ఏళ్ల క్రితం చనిపోగా కుమార్తెల వివాహాలు కావడంతో ఒంటరిగా ఉంటున్నాడు. దీంతో ఒంటరి జీవితంపై విరక్తి చెందిన కిషన్‌రావు జనవరి 23న తన పెద్దకుమార్తె వద్దకు వెళ్లి తాను కొద్దిరోజులు దూరంగా వెళ్తున్నా.. తన కోసం వెతకవద్దని చెప్పాడు. తన సెల్‌ఫోన్‌ను స్కూటీ డిక్కీలో పెట్టి స్కూటీని కుమార్తె వద్ద వదిలేశాడు. అనంతరం రాయదుర్గం వచ్చి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా సుమారు 40రోజుల క్రితమే ఉరివేసుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

గంజాయి సేవిస్తున్న ఏడుగురి అరెస్టు

20 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం

హైదర్‌నగర్, మార్చి3(ఆంధ్రజ్యోతి): గంజాయి సేవిస్తున్న ఏడుగురిని అరెస్టు చేసిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం... నిజాంపేట రోడ్డులో ఏడుగురు గంజాయి సేవిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడిచేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 20 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయినవారిలో వంశీర్‌రాజు, కె.శరత్, వీరమోహన్, కె.కాశీశంకర్, వి.వెంకటేష్‌రెడ్డి, వెంకటదుర్గాసాయి, కె.దేవీ మణిప్రసాద్ ఉన్నారు. వారు ప్రదీప్, సీహెచ్ సుదేష్ నుంచి గంజాయి కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో11 కేవీ మరమ్మతుల కారణంగా ఉదయం 11 నుంచి 4 వరకు శ్రీనివాసనగర్ ఫీడర్, జగద్గిరిగుట్ట ఫీడర్లలో ఉమాదేవినగర్, ఎన్టీఆర్‌నగర్, లెనిన్‌నగర్‌లో విద్యుత్ ఉండదని ఏఈ చైతన్య భార్గవ్ ఒక ప్రకటనలో తెలిపారు.



కుంగిన మ్యాన్‌హోల్

కుంగిన మ్యాన్‌హోల్.. మరమ్మతులు చేయాలి

కుత్బుల్లాపూర్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ ప్రసూననగర్‌లో మ్యాన్‌హోళ్ల వేసిన మూన్నాళ్లకే శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. కాలనీలోని రామాలయం నుంచి సీనియర్ సిటిజన్ భవనం వైపు వెళ్లే రోడ్డులో గత రెండు నెలల క్రితం బాక్స్ డ్రైన్ వేసి వరద నీరు వెళ్లేందుకు జాలి మ్యాన్‌హోళ్లను నిర్మించారు. నెలలు కూడా గడువకముందే మ్యాన్‌హోల్ పైకప్పు శిథిలమై కుంగిపోయింది. మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

నాలాలపై అక్రమ నిర్మాణాలు

- **బీజేపీ నేత ఆకుల సతీష్**

కుత్బుల్లాపూర్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : నాలాలపై అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ అధికారులు ప్రోత్సహిస్తున్నారని బీజేపీ నాయకులు ఆకుల సతీష్ ఆరోపించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ సర్వే నంబర్ 229-233, ప్లాట్ నెం.1/పీ, 22/పీ గణేష్ హౌజింగ్ కాలనీ మీదుగా వెళ్లే ఫాక్స్‌సాగర్ నాలాను ఆక్రమించి 2019లో అనుమతులు తీసుకొని, 2024లో పనులు ప్రారంభించారనే ఫిర్యాదుతో టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిని సీజ్ చేశారు. సీజ్ చేసినా దర్జాగా మరలా నిర్మాణం పూర్తి చేసుకునేలా సంబంధిత అధికారులు ప్రోత్సహిస్తున్నారు. కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ నిర్మాణాలను పూర్తి చేసి అద్దెకు ఇస్తామని ఏకంగా బోర్డులు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహను కలిసి సోమవారం ఆయన ఫిర్యాదు చేశారు. అదేవిధంగా చింతల్ శ్రీనివాస్‌నగర్ మీదుగా వెళ్లే నాలా ఆక్రమించారని ఫిర్యాదు చేయగా నామమాత్రంగా సీజ్ చేశారని, మరలా నిర్మాణాలు మొదలుపెట్టినా కనీసం పోలీసులు కేసు నమోదు కూడా చేయలేదన్నారు. నాలాలపై అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం, ఫిర్యాదుల రాగానే సీజ్ చేయడం, కొన్ని రోజులకు మరలా పునఃనిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, చందు, ఈశ్వర్‌రెడ్డి, శ్యాంకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



డీసీ నర్సింహకు ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్ తదితరులు



ప్రజలతో మాట్లాడుతున్న జీ.ఎం అశోక్

వారం రోజుల్లో నీటి కొరత తీరుస్తాం

పేట్‌బషీరాబాద్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : వారంరోజుల్లో కుత్బుల్లాపూర్‌లో నీటి కొరత లేకుండా చూస్తామని జలమండలి జీఎం అశోక్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ ఐడీపీఎల్‌లోని జలమండలి కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో సూరారం, జగద్గిరిగుట్ట, చింతల్, ఇంద్రసింగ్‌నగర్‌లో తాగునీరు తక్కువగా వస్తున్నాయని తెలిపారు జగద్గిరిగుట్టలో డ్రైనేజీ లైన్ వేయాలని, సూరారంలో మురుగు నీటి సమస్యలు తీవ్రతరంగా ఉందని స్థానికులు జీఎంకు వినతి పత్రాన్ని సమర్పించారు. పైప్‌లైన్ మరమ్మతుల కారణంగా నీటి కొరత ఏర్పడిందని, త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని అశోక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

చెత్తను తొలగించాలని వాకర్స్ వినతి

పేట్‌బషీరాబాద్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల వెన్నెలగడ్డ చెరువు పరిసర ప్రాంతాల్లో చెత్త పేరుకుపోయింది. దీంతో ఉదయం, సాయంత్రం చెరువుకట్టపై వాకింగ్ చేసే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాకింగ్ చేసే సమయంలో పక్కనే ఉన్న చెత్త, చెదారం, ప్లాస్టిక్ కవర్లు గాలికి ఎగిరి వచ్చి ముఖంపై పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో చెరువులో, చెరువు కట్టపై చెత్తా, చెదారాన్ని వేస్తే వెయ్యి రూపాయల జరిమానా విధిస్తామని జీహెచ్ఎంసీ వారు బోర్డు కూడా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కట్టపై ఆ బోర్డు కనిపించడం లేదు. అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని వాకర్స్ కోరుతున్నారు.



పేరుకుపోయిన చెత్త



రోడ్డుపై వేసిన పైప్‌లు

పైప్‌లు వేశారు.. పనులు మరిచారు

పేట్‌బషీరాబాద్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): మురుగునీటి వ్యవస్థను మెరుగుపరిచేందుకు అధికారులు పైప్‌లు వేసి నెలలు గడుస్తున్నా పనులు నిర్వహించడం లేదని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో పైప్‌లైన్ రోడ్డులోని ఆరమ్స్ బర్గ్ అపార్టుమెంట్స్ దగ్గర మురుగునీరు ఏరులై పారుతుండటంతో స్థానికులు ఈ విషయాన్ని ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సంబంధిత అధికారులు జనాభాకు అనుగుణంగా పైప్‌లైన్ వ్యవస్థ లేకపోవడంతోనే ఇలా జరుగుతోందని ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంతో, వారు నిధులు మంజూరు చేయించారు. పనులు చేపట్టేందుకు పైప్‌లను వేసిన అధికారులు విద్యుత్ స్తంభాలు అడ్డు వస్తున్నాయని విద్యుత్ అధికారులకు మార్చాలని తెలియజేశారు. ఆ శాఖవారు స్తంభాలు మార్చకపోవడంతోనే పనులు నిలిచిపోయాయని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు స్పందించి మురుగు నీరు పనులను చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



పాత వస్తువుల సేకరణ కోసం ఏర్పాటు చేస్తున్న కౌంటర్

నిరుపేదలకు చేయూత

- **పాత వస్తువుల సేకరణకు జంట సర్కిళ్లలో కౌంటర్లు**

కుత్బుల్లాపూర్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల ప్రాంగణంలో నిరుపేదలకు చేయూత నందించేందుకు పాత వస్తువుల సేకరణ కోసం ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. సోమవారం కార్యాలయం ఆవరణలో ఓ షెడ్డును సిబ్బంది నిర్మించారు. ఈ సందర్భంగా సర్కిల్ వైద్యాధికారి కవిత మాట్లాడుతూ ఎవరైనా ఇంటిలోని పాత వస్తువులు, దుస్తులు, వంట సామగ్రి, నోటు, పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర పాత వస్తువులను ఈ కేంద్రంలో అందజేయవచ్చని తెలిపారు. విద్యా సంవత్సరం పూర్తవుతున్న నేపథ్యంలో విద్యార్థులు మానవతా దృక్పథంతో ఇక్కడ అందజేస్తే నిరుపేదలకు చేయూతను అందించిన వారవుతారని తెలిపారు.



అధికారులు అప్రమత్తం కావాలి

జగద్గిరిగుట్ట నుంచి షాపూర్‌నగర్ వెళ్లే హెచ్ఎంటీ పైప్‌లైన్ రోడ్డులో చెట్టును కొమ్మలను తొలగించిన గాజులరామారం సర్కిల్ అధికారులు రోడ్డు పక్కన ఉన్న చెట్టు మొదలును తొలగించకపోవడంతో ప్రమాదకరంగా మారింది. వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. అధికారులు అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది.

- జీడిమెట్ల 3 (ఆంధ్రజ్యోతి)



సన్మానం

పేదలకు సేవ చేసినందుకు కేపీ విశాల్‌గౌడ్‌కు ఇటీవల ఇంటర్నేషనల్ ఎక్స్‌లెన్స్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా నాగపూర్‌పట్నంలో మహారాష్ట్రలోని 33 జిల్లాలకు చెందిన సుమారు రెండువేలమంది గౌడ కులస్తులు ఆయనను సన్మానించారు.

- పేట్‌బషీరాబాద్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి)

బస్ రూట్ పొడిగింపు

ప్రజల సౌకర్యార్థం గాజులరామారం బస్సు నంబరు 171కెను ఎల్లమ్మబండ వరకు పొడిగిస్తూ, 171వైగా మార్చినట్లు డిపో మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. మంగళవారం గాజులరామారం, మహదేవపురం, ఎల్లమ్మబండ కాలనీల ప్రజల సౌకర్యార్థం కోసం రూట్‌ను పొడిగించామన్నారు.

- జీడిమెట్ల, మార్చి 3 (ఆంధ్రజ్యోతి)

